

ఈవీఎంలలో భవిత భద్రం


వనపర్తిలో..

- మార్పు కోరిన ఓటరు
- పోలింగ్‌లో కనిపించిన ప్రభుత్వ వ్యతిరేకత
- వ్యతిరేక ఓటు చీలకపోతే కాంగ్రెస్‌కే లాభం
- మంత్రులు, ప్రధాన ఎమ్మెల్యేలకు ఎదురుగాలి
- ఎమ్మెల్యేలకు ముచ్చెమటలు పట్టించిన యువత,నిరుద్యోగులు,కార్మికులు


గద్వాలలో..

ప్రభుత్వ వ్యతిరేకత ఒక వైపు అభ్యర్థుల నియంత పాలన మరోవైపు జిల్లా ప్రజలను ప్రభావితం చేసింది. అధికార పార్టీ నాయకులు ఎంత ప్రచారం చేసినా... ప్రజల చెవికి ఎక్కలేదు. మంత్రులు ఎమ్మెల్యేలకు సైతం ఎదురుగాలి తప్పడం లేదు. ముఖ్యంగా యువత నిరుద్యోగులు అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టించారు. సుమారు 40 రోజులుగా అధికార బీఆర్ఎస్, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రచారం ఎవరిని ఒడ్డుకు చేర్చుతుందో చూడాలి. గురువారం జరిగిన పోలింగ్‌లో కాంగ్రెస్ గాలి వీస్తోందని అనేక సర్వేలు చెబుతున్నాయి. కాంగ్రెస్ బాగా పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన నాయకుల దూకుడును జిల్లా ఓటర్లు అంగీకరించలేదు. ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో రెండు అలంపూర్, అచ్చంపేట నియోజకవర్గాలను ఎస్సీలకు కెటాయించారు. అచ్చంపేటలో ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు గువ్వల తీరు బాగా లేదనే చర్చ ఉంది. ఇతని వ్యవహార తీరు పట్ల సొంత కార్యకర్తలే విసుక్కుంటున్నారు. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఆగడాలను నిలువ రించడానికి ప్రయత్నం చేస్తే... దాడులు సైతం చేశారు. దీంతో అక్కడ అధికార పార్టీకి వ్యతికేక వాతావరణం నెలకొంది. ఇక అలంపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గతంలో ఓడిన సానుబూతి ఉంది. ముఖ్యంగా బీఆర్ఎస్ అభ్యర్థికి రాజకీయ అనుభవాలు లేవు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్‌రాంరెడ్డి నిలబెట్టాడు. దీంతో అక్కడ అధికార పార్టీకి వ్యతిరేక వాతావరణం ఉంది. దీంతో గురువారం జరిగిన ఎన్నికల్లో అధికశాతం కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపినట్లు సమాచారం.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వివరాలు మధ్య పేజీలో...

ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను

పకడ్బందీగా నిర్వహించాలి

.నవతెలంగాణనీ కందనూలు

డిసెంబర్ 3న ఆదివారం నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ను అత్యంత పగడ్బందీగా జాగ్రత్తగా ఈవీఎంల కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించాలని అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరెట్ సమావేశమందిరంలో డిసెంబర్ 3వ తేదీన నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మూడు నియోజకవర్గాల కౌంటింగ్ నిర్వహణ లో భాగంగా కౌంటింగ్ విధులు నిర్వహించే కౌంటింగ్ సహాయ కౌంటింగ్ సూపర్వైజర్లు, మైక్రో అబ్జర్వర్లకు రెండోవ విడత శిక్షణా తరగతులు నిర్వహించి కౌంటింగ్ నిర్వహణపై సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... నాగర్ కర్నూలు జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 3న వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ఈ కౌంటింగ్ నిర్వహణకు విధులు కేటాయించిన కౌంటింగ్ సిబ్బంది నిష్పక్ష పాతంగా కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం వారి ఎన్నికల నియమావళి పై రూపొందించిన మాన్యువల్ పై పూర్తి అవగాహనను ఏర్పరచుకొని పగడ్బందీగా ఎన్నికల కౌంటింగ్ జరపాలన్నారు.కౌంటింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమైన ఉంటుందన్నారు.అబ్జర్వర్ల పరిధిలో పనిచేయుటకు మైక్రో అబ్సార్బర్లు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.బ్యాంకు సిబ్బంది మాత్రమే మైక్రో అబ్జర్వర్లుగా వ్యవహరిస్తారన్నారు. మాస్టర్ ట్రైనర్ బాలరాజ్ మాట్లాడుతూ.... అసెంబ్లీ ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి కేటాయించిన కౌంటింగ్ సిబ్బంది, అధికారులు కౌంటింగ్ మాన్యువల్ లోని ప్రతి అంశం పై అవగాహన అవసరమని తెలుపుతూ సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణ తరగతుల అనంతరం కౌంటింగ్ సూపర్వైజర్స్ సహాయ సూపర్వైజర్లకు ప్రాక్టికల్ గా డమ్మీ కౌంటింగ్ ప్రక్రియను కౌంటింగ్ పర్సనల్స్ చే చేయించి వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ శిక్షణ తరగతులలో ఎన్నికల శిక్షణా పర్యవేక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు, ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే, ఎన్నికల విభాగం అధికారులు, పాల్గొన్నారు.



ఎన్నికల రౌండ్ల వారిగా ఫలితాలను సకాలంలో

మీడియాకు చేరవేయాలి

- డీపీఆర్ఓ సీతారాం
- డిసెంబర్ 3న నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో కౌంటింగ్
- ప్రతి రౌండ్లో ఫలితాలను పర్యవేక్షించే ందుకు ముగ్గురు మీడియా ప్రతినిధుల ఎంపిక

నవతెలంగాణ- కందనూలు

కౌంటింగ్ మీడియా సెంటర్ ఏర్పాట్లను పరిశీలించిన డీపీఆర్ఓ సీతారాం. నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో డిసెంబర్ 3వ తేదీన జరిగే కౌంటింగ్ ప్రక్రియకు మూడు నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ పాత్రికేయుల కౌంటింగ్ మీడియా సెంటర్ ఏర్పాటును శుక్రవారం సాయంత్రం డిపిఆర్ఓ సీతారాం తన సిబ్బందితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. నియోజక వర్గాల వారీగా మీడియాకు రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడిని వెంట వెంటనే అందజేయాలని సిబ్బందికి సూచించారు. మీడియా సెంటర్లో టీవీ ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారుల సంతకం తోనే ఫలితాలను మీడియాకు వెల్లడించాలని సూచించారు.ప్రతి రౌండ్లో ఫలితాలను పర్యవేక్షించేందుకు ముగ్గురు ముగ్గురు మీడియా ప్రతినిధులను కౌంటింగ్ హాల్లోకి తీసుకువెళ్లి చూయించా లన్నారు. మీడియా సిబ్బందికి కావలసిన త్రాగునీరు భోజన వసతిని సకాలంలో ఏర్పాట్లు చేయాలన్నారు.ఎం సి ఎం సి సిబ్బంది ఎన్నికల కౌంటింగ్ రోజు నిర్వహించాల్సిన అంశాల వారీగా చర్చించారు. ఆయన వెంట ఏపీఆర్ఓ తిరుపతయ్య, పి ఆర్ ఓ పాషా, ఫోటోగ్రాఫర్ శ్రీనివాస్ వీడియో గ్రాఫర్ తరుణ్ ఉన్నారు.

చంద్రశేఖర్ గౌడ్ పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలి

మహబూబ్ నగర్ : పాలమూరు లో నిన్న పోలింగ్ రోజు టి ఎన్ జి ఓ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి గారి పై దాడి చేయించిన చంద్రశేఖర్ గౌడ్ అలియాస్ చందుబావ ను ఎఫ్ ఐ ఆర్ లో చేర్చాలని పాలమూరు ప్రజా సంఘాల జేఏసీ తరపున అన్ని సంఘాల ప్రతినిధులు జిల్లా ఎస్పీనీ కోరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పలు ప్రజా సంఘాల నాయకులు ఎస్పీని కలిశారు.



ఓట్ల పండగ అయిపోయింది ఇక పట్నానికి..

- ముల్లె ముతా సదురుకుంటున్న పల్లెవాసులు
- అమ్మ పొయ్యొస్తాం సంక్రాంతికి వస్తాం

నవతెలంగాణ- బాలానగర్

నవంబర్ 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి పట్నం నుండి పల్లెలకు వచ్చిన ఓటర్లు తమ తల్లిదండ్రుల పిల్లలతో పండగ జరుపుకొని పని కోసం పట్నం బయలుదేరుతున్న పల్లెవాసులు బాలానగర్ ఉమ్మడిమండలంలో 37 గ్రామపంచాయతీలు 116 గిరిజన తండాలు ఉన్నాయి. ఇక్కడ పనిచేసే చాలా మంది పట్నంలో ఆటో డ్రైవర్ మేస్త్రి పలు రకాల పనులు చేసుకుని జీవనం గడుపుతూ ఓట్ల కోసం గత నెల 29న తమ తమ గ్రామాలకు చేరుకొని 30వ తేదీన ఓట్లు వేసుకొని ఒకటవ తారీఖున తమ పనుల కోసం పట్నం బయలుదేరారు. మళ్లీ సంక్రాంతి పండుగకు తిరిగి వస్తామని పల్లెవాసులు ఎవరూ గెలిస్తే మనకేంటి మన ఓటు వేసాం అంతే . తిరుగు ప్రయాణం చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ , ఇండిపెండెంట్ పార్టీలు ఓటుకు ఇంత అని అప్పజెప్పడంతో ఓటు వినియోగించుకొని తిరుగు పయనమయ్యారు.

హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉండాలి

- డా.వెంకట్ దాస్

కందనూలు /నాగర్ కర్నూల్ : ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో , రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ , మదర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.వెంకట్ దాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకట్ దాస్ మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అవగాహన ద్వారా మాత్రమే ఎయిడ్స్ నియంత్రణ సాధ్య మని సూచించారు. ఆశా కార్యకర్తలు ఏ.ఎన్.ఎమ్.లు వ్యాధిగ్రస్తుల సమాచారాన్ని గోప్యత పాటిస్తూ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలోనీ ఐ.సి. టి.సి. సెంటర్ లో నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ నియంత్రణకు వైద్య అధికారులు సిబ్బంది, రెడ్ క్రాస్ సభ్యులు మరియు ఆశా కార్యకర్తలు మదర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఉద్యోగులతో ఎయిడ్స్ నియంత్రణకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారి డా. నారాయణ స్వామి, జిల్లా ఉప మలేరియా అధికారి శ్రీనివాసులు, రెడ్ క్రాస్ సెక్రటరీ సి.రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, ఎమ్.పి.ఎచ్. ఓ. విద్య సాగర్, కేశవులు, నరసింహ, రమాదేవి, చంద్రకల, మదర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మేనేజర్ విజయలక్ష్మి, ఎచ్ .ఐ.వి. కౌన్సిలర్స్ గుర్నాథ్,శివశంకర్, రేనయ్య పాల్గొన్నారు.



పీజీ ఫోర్త్ సెమిస్టర్ రాసిన విద్యార్థులకు రిజల్ట్ తెలియజేయాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఉన్న పీజీ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఫోర్త్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదలై రెండు వారాలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యార్థులకు చెప్పడంలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. విద్యార్థులు స్వయంగా కళాశాలకు వెళ్లి అడిగిన కళాశాల ఫీజు మొత్తం చెల్లిస్తేనే మీకు రిజల్ట్ చెప్తామని యాజమాన్యం అంటున్నారు. రెండు వారాల నుండి విద్యార్థులకు రిజల్ట్ చెప్పకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. కార్పొరేట్ కళాశాల కన్నా ప్రభుత్వ కళాశాలలు ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. పాలమూరు విశ్వ విద్యా లయం ప్రైవేట్ విశ్వ విద్యాలయం లాగా వ్యవరిస్తున్నదని అన్నారు. యూనివర్సటీ పరిధిలోని వనపర్తి పీజీ కళాశాలలో పీజీ ఫోర్త్ సెమిస్టర్ రాసిన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. యూనివర్సిటీ వీసీకి సమాచారం ఇచ్చిన సరిగ్గా పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ విషయం పై విసి నీ కలువలనుకున్న అందుబాటులో ఉంటలేడని అన్నారు. పీజీ కళాశాలలకు పాలమూరు యూనివర్సిటీ నుండి ఫీజు మొత్తం కడితేనే ఫలితాలు చెప్పాలని ప్రతి కళాశాలకు సర్కిలర్ పంపినాట్లు తెలిసిందని అన్నారు. అది సరైన పద్ధతి కాదని అన్నారు. తక్షణమే పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఉన్న పిజీ కళాశాలలలో ఫోర్త్ సెమిస్టర్ రాసిన విద్యార్థులకు రిజల్ట్ తెలియజేయాలని అన్నారు.పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే నిర్ణయాలను విశ్వ విద్యాలయం ఉపసంహరించుకోవలని డిమాండ్ చేసినారు. లేకపోతే విద్యార్థుల సమస్య పరిష్కారము కొసం ఉద్యమిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్,నాయకులు నందు, అంజి ,బాలాజీ, రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ నేతలు

తిమ్మాజిపేట : టీపీసీసీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు యనమల రేవంత్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దానం బాలరాజ్ తెలిపారు. ఈ నెల 30న తెలంగాణలోని శాసనసభ స్థానాలకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేసిన రేవంత్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసినట్లు దానం బాలరాజు తెలిపారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోడిదల రాము యూవత కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ దానం బాలరాజు నాయకులు శేఖర్ రెడ్డి ని కలిసి పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేసినందుకు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

డిసెంబర్ రెండో వారంలో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

కందనూలు : విద్యార్థులలో సృజనాత్మక శక్తి వెలికి తీసి వారిలోని ఆలోచన శక్తిని, సైన్స్ పరిజ్ఞాన పరిశీలనా నైపుణ్యాన్ని మరియు ప్రయోగ నైపుణ్యాలను పెంపొందిస్తూ భావి శాస్త్రవేత్తలను తయారు చేయడానికి అవకాశం కలిగించే జిల్లాస్థాయి విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన డిసెంబర్ రెండవ వారంలో నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రింద తెలియపరిచిన ప్రదర్శనలో నిర్వహించు అంశాల వారీగా విద్యార్థులు తమ ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన అంశము : బీ సమాజం కోసం శాస్త్ర సాంకేతిక విద్యఉప అంశాలు: ఆరోగ్యం, పర్యావరణహిత జీవన విధానం, వ్యవసాయం, కమ్యూనికేషన్ మరియు రవాణా, గణన నైపుణ్యం,జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థుల నుండి పైన తెలిపిన అంశాల నుంచి ఉన్నత పాఠశాల నుంచి ఏవైన రెండు ప్రదర్శనలు ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఒక ప్రదర్శన తప్పకతీసుకురావాలని డీ ఈ ఓ అన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన లోనే గత విద్యా సంవత్సరం ఎంపికైన 66 ఇన్స్పైర్

అవార్డ్స్ ప్రదర్శనలు కూడా ప్రదర్శించవలనని డిఈఓ సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు విద్యార్థులకు సెమినార్ ను కూడా నిర్వహిస్తారని అన్నారు. సెమినార్ అంశము:: ఆరోగ్య మరియు సుస్థిరమైన భూగ్రహం కోసం- చిరుధాన్యాలు. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి ప్రదర్శనలు ప్రదర్శించేటట్టు సైన్స్, గణిత ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. మరిన్ని వివరములకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి (9989921105)ని సంప్రదించాలిలని ఆయన కోరారు.



గురుకులంలో ఎయిడ్స్‌పై అవగాహన

- డీఎంహెచ్ఓ శ్రీనివాసులు

మదనాపురం : మదనాపురం గురుకుల కళాశాలలోని పదవతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుక్రవారం వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీనివాసులు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు అంశాలపై వివరించారు. ఎయిడ్స్ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముందుగా హెచ్ఐవీ సోకిన వ్యక్తుల్లో రోగ నిరోధక శక్తి క్షీనిస్తుందన్నారు. అనారోగ్యాన్ని కలిగించే అంటువ్యాధులతో పోరాడే శక్తిని మన శరీరం కోల్పోతుందని సూచించారు. దీని వల్ల మరణం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా భవిష్యత్‌ను చక్కది ద్దుకునే విదంగా బాటలు వేసుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గురుకు లాల జిల్లా కన్వీనర్, కళాశాల ప్రిన్సిపాల్ జీఎస్ రవీందర్, వైద్యులు డాక్టర్ జయచంద్ర మోహన్, డాక్టర్ భవాని రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ ప్రమీల, సిబ్బంది భారతమ్మ, హజీ, సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

గద్వాల,నారాయణపేట

శనివారం | డిసెంబర్ 2, 2023 | www.navatelangana.com

స్ట్రాంగ్‌రూమ్‌కు ఈవీఎంల తరలింపు



జోగులాంబ గద్వాల : ప్రియదర్శిని డిగ్రీ కళాశాల నుంచి ఉదయం పోలింగ్ అనంతరం వచ్చిన ఈవీఎంలను పోలీసు భద్రత , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆధ్వర్యంలో సీల్ చేసి గోనుపాడు పాలిటెక్నిక్ కళాశాల స్ట్రాంగ్ రూమ్ కు తరలిం చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూ రు క్రాంతి తెలిపారు. ఈ నెల 3న జరిగే ఎన్ని కల లెక్కింపు కార్యక్రమానికి ఈవీఎంలను స్థానిక పోలీసులు, ఆర్మ్‌డ్ రిజర్వు, కేంద్ర బలగాలతో స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్లు తెలిపారు. కలెక్టర్‌తో పాటు గద్వాల్ రిటర్నింగ్ అధికారి అపూర్వ్ చౌహాన్ , తహసీల్దార్ నరేందర్ , పోలీస్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మార్పు కోసం..
కాంగ్రెస్‌వైపు మొగ్గు

మరికల్ : మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికలు మునుపు ఎన్నడు లేనంత గా ఆసక్తిగా జరిగాయని విద్యావంతులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పేర్కొంటుండడం విశేషం. ఎన్నికలు జరిగిన రోజు సైతం మెజార్టీగా కాంగ్రెస్‌కు ఓటు వేసినట్లు పలువురు చర్చించుకోవడం కొసమెరుపు. తెలంగాణ ఏర్పడ్డాక ఇది మూడో అసెంబ్లీ ఎన్నికలు కాగా గత రెండు దఫాలుగా జరిగిన ఎన్నికలకు ప్రస్తుతం జరిగిన ఎన్నికలకు తేడా ఉందని విద్యావంతులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రజలు కూడా గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీకి అధికారం కట్టబెట్టామని, ప్రస్తుత ఎన్నికల్లో మార్పు కోసం కాంగ్రెస్‌కే ఓటు వేయాలని నిశ్చయించుకున్నట్లు తెలుస్తోంది. ఇంకో విచిత్రం ఏమిటంటే తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీకి ఇచ్చిన ఐదు సంవత్సరాలు అధికారం ఇవ్వాలని మండల, నియోజక వర్గాల్లోని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. ఏ రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థుల తరఫున ఓటర్లకు డబ్బు, మద్యం పంచిన తీసుకున్నామని మార్పుకోసం కాంగ్రెస్ పార్టీకే ఓటు వేశామని ఏ గ్రామంలో చూసినా అక్కడక్కడ చర్చించు కోవడం కనిపించింది. పాలనపరంగా రాష్ట్రంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని, మాయమాటలు తప్పా అమలులో అది జరగడం లేదని అందుకు మార్పు కావాలని కోరుకుంటున్నట్లు నిరుద్యోగ, పట్టభద్రులు, బహటంగా పేర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో గత పది సంవత్సరాలుగా పాలకులు ప్రజా సొమ్మును దోచుకొని తిన్నారని కోట్ల విలువచేసే హైదరాబాదులో భూములు ఆక్రమించు కున్నారని ముఖ్యమంత్రి, మంత్రులు గత పది సంవత్సరాల పాలనలో వేల సంవత్సరాల పరిపాలనలో వేలకోట్లు, వందల ఎకరాల ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకున్నారని పలు రాజకీయ పార్టీల నాయకులు చర్చించు కోవడం గమనార్హం.దీంతో దొరల పాలనకు చరమగీతం పాడాలని నిర్ణయించుకొని తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ద్వారానే సుపరిపాలన సాధ్యమవుతుందని పలువురు చర్చించుకోవడం కొసమెరుపు. ఏది ఏమైనా ప్రజలు మార్పు కోరుకున్నారని, దీంతో కాంగ్రెస్ వైపే మొగ్గు చూయించినట్లు గ్రామాల్లోని ప్రజలు, యువకులు పేర్కొంటున్నారు. నారాయణపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పర్ణికారెడ్డి అత్యధిక ఓట్లతో గెలుపొందుతారని నియోజక వర్గ ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

మల్దకల్ : డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణపై మల్దకల్ పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. అంతకుముందు విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామాంజనేయులుగౌడ్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అనేది హెచ్ఐవీ వైరస్‌తో వస్తుందని, ఇది ముఖ్యంగా అనవసర లైంగిక సంపర్కం, రక్తమార్పిడీ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు వాడిన సిరంజీలు, బ్లేడులు వాడడం వలన వస్తుందని పేర్కొన్నారు. రోగనిరోధక శక్తిని పూర్తిగా తగ్గించి ప్రాణాంతకంగా మారుతుందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదా వ్యాక్సిన్ లేదని, నివారణే మార్గమని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను సమాజం నుంచి వెలివేయకుండా వారి జీవిత కాలాన్ని పెంచుకోవడానికి మనోస్థైర్యాన్ని ఇవ్వాలని సూచించారు. అన్ని సూచనలు పాటిస్తూ ప్రజలు ఎయిడ్స్ బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు దేవసేనారెడ్డి, శ్రీనాథ్, తిమోతి, రవి ప్రకాష్ శెట్టి, ఆంజనేయులు, జయరాం, ఇఫ్తికర్ తదితరులు పాల్గొన్నారు.



జయాపజయాలపై..
సర్వత్రా ఉత్కంఠ

- బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి రెండోసారి విజయం వరిస్తుందా..?
- సరితమ్మ విజయ ఢంకా మోగిస్తుందా..?
- గెలుపుపై.. ఎవరి దీమా వారిదే..!



గట్టు : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల హోరా హోరీ పోరు గురువారంతో ముగిసింది.. ఎన్నికల కమిషన్ కన్నుగప్పి ఆయా పార్టీలు పలుచోట్ల నిబంధనలకు పాతరేశారు. ఏది ఏమైనా మొత్తానికి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఇక ఫలితాల వెల్లడి మిగిలింది. ఫలితంఎవరికి దక్కుతుందన్న మీమాంసలో అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పడ్డారు. ఫలితాల వెల్లడి ఆదివారం ఉండడంతో నాయకులు అంచనాలు వేసే పనిలో నిమగ్నమయ్యారు. గద్వాల అసెంబ్లీలో ఎన్నికలు జరిగిన తీరును ఓసారి పరిశీలిస్తే.. ఊహించని మలుపులు ఎన్నికలు సమీపిస్తున్న తరుణం నుంచి ఎన్నికల కోడ్ వచ్చేదాకా నియోజకవర్గంలో ఊహించని మలుపులు చోటుచేసుకున్నాయి.బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డికి టికెట్ అందరికంటే ముందు నిర్ణయం. బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వర్గం కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్‌కు చెందిన పటేల్ ప్రభాకర్ రెడ్డిని, బీజేపీ పార్టీకి చెందిన గడ్డం కృష్ణారెడ్డి తదితర అగ్రశ్రేణి నాయకులూ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా సింహం గుర్తుతో రంగంలోకి గొంగళ్ల రంజిత్ కుమార్ దిగారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత జోరుగా.. హుషారుగా తమ తమ ప్రచారాలు కొనసాగించారు. బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తరఫున సీఎం కేసీఆర్ ప్రచారానికి రావడం, సరితమ్మ తరుపున ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డి , కర్నాటక మంత్రి ప్రచారం చేశారు. బీజేపీ పార్టీ తరపున హోం శాఖ మంత్రి అమిత్ షా రావడంతో ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీకి నెలకొంది.

విజయం ఎవరిని వరించునో...?

గద్వాల నియోజక వర్గంలో ఆయా పార్టీల అభ్యర్థులఫలితాలు ఎవరి వైపు ఉంటాయనే దానిపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. ఎగ్జిట్ పోల్ అంచనాల ప్రకారం..రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తెలుస్తోంది. అయితే ఒక ఎనిమిది ప్రముఖ ఎగ్జిట్ పోల్స్ చేసిన సర్వేలో ఒక్క ఎగ్జిట్ పోల్ మినహా మిగతా ఏడింటిలో గద్వాల నియోజకవర్గం లో సరితకు అనుకూలంగా రావడంతో కాంగ్రెస్ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపుతున్న అంశం. అయితే ఈ పోల్ అంచ నాలను బీఆర్ఎస్ నాయకులు తిప్పి కొడుతున్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డికే విజయం ఖాయమని బీఆర్ఎస్ నాయకులు దీమా వ్యక్తం చేస్తున్నారు. మండలాలు, గ్రామాల వారీగా ఎవరికి వారు తమకు వచ్చిన ఓట్లను అంచనా వేసుకుంటున్నారు. కొన్నిచోట్ల స్థానిక నాయకుల కారణంగా కూడా ప్రధాన పార్టీల ఓట్లలో తేడాలు వచ్చినట్లు స్పష్టం అవుతోంది. సర్పంచులు, వార్డు సభ్యులు, మున్సిపాలిటీల్లో చైర్మన్ల, కౌన్సిలర్ల కారణంగా కొన్నిచోట్ల ఓట్లు ప్లస్ కాగా, వారి మీద ఉన్న వ్యతిరేకత కూడా పార్టీ మీద పట్టణంలో ప్రభావం చూపింది. ఈ క్రమంలో ఎవరు గెలుస్తారు.. ఎవరికి ఓటమి? అన్నది ఉత్కంఠ నెలకొంది. ఈ నెల 3న సాయంత్రం ఫలితాల వెల్లడిస్తే కానీ దీనిపై స్పష్టత రాదు. అందుకే అందరి చూపు ప్రస్తుతం ఫలితాలపైనే ఉంది. సింహం పంజా పడేది ఎవరిపై? సింహం గుర్తుతో బరిలోకి దిగిన గొంగళ్ల రంజిత్ కుమార్ నియోజకవర్గ నలుమూలల అధిక ఓట్లు సాధించినట్లు సమాచారం. ఇది ఆయనను విజయం వైపు తీసుకు వెళ్తుందా..లేకా.. ప్రధాన పార్టీల జయాపజయాలను శాసిస్తుందా..? అన్నది సందిగ్ధంగా మారింది. ఒకవేళ ఓట్లను చీలిస్తే ఆ ప్రభావం బీఆర్ఎస్ పైన ఉంటుందా,? లేక కాంగ్రెస్ పైన ఉంటుందా? అన్నది అనుమానం వ్యక్తమవుతోంది. ఇక కమలం తరఫున పోటీ చేస్తున్న బలగేర శివారెడ్డికీ గట్టు మండలం, మల్దకల్ ప్రాంతాలలో మంచి ఓటింగ్ వచ్చింది. ఈయన ప్రభావం కూడా రెండు పార్టీల పైన ఉంటుందనేది స్పష్టమవుతుంది. నలుగురు రంగంలోకి దిగడంతో చీలిక ఏర్పడి అది ప్రధాన పార్టీల్లో ఒకరికీ ప్లస్ గా, మరొకరికి మైనస్ గా మారబోతుంది. అది ఎవరికీ అనేది ..? మొత్తానికి ఇది పార్టీ అభ్యర్థులకే కాదు, నేతలు, కార్యకర్తలు, ఆయా పార్టీల అభిమానులు, ఓటర్లలో సైతం ఉత్కంఠ నెలకొంది. ఏదిఏమైనప్పటికీ ఆదివారం వెలువడే ఎన్నికల ఫలితాల వరకు వేచిచూడాల్సిందే.

శ్రీశైలానికి పాదయాత్ర



అలంపూర్ : అలంపూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ ఎమ్మెల్యేగా బారీ మెజారిటీతో గెలవాలని కోరుతూ శుక్రవారం అలంపూరు మండలంలోని లింగనవాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు, కార్యకర్తలు జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని శ్రీశైలం వరకు పాద యాత్ర చేపట్టారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను దర్శించుకుని, నూటొక్క టెంకా యలు కొట్టారు. అలంపూర్ పట్టణ ంలోని గాంధీ చౌక్ నుంచి సగినల రాజు ఆధ్వర్యంలో పాదయాత్రను ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోకారి, మద్దూరి శ్రీధర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల మహేష్, సర్పంచ్ తన యుడు ఇస్మాయిల్, సుద్దుల పాండు, గ్రామ అధ్యక్షులు వెంకటేష్, కే.వెంకటేష్, ధను, రాజశేఖర్, పెద్ద తిప్పన్న, స్వాములు, చిన్న, రామకృష్ణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పంటలకు నీటిని వదలాలని..
మిరప పంట రైతుల మొర

ఉండవల్లి : ఆర్డీఎస్ కెనాల ద్వారా 38 డిస్ట్రిబ్యూటర్ కింద రైతులకు సాగునీటిని వదలాలని క్యాతూరు రైతులు గొల్ల రవి, శివన్న తదితరులు కోరారు. ఆర్డీఎస్ కెనాల్‌కు 31 డిస్ట్రిబ్యూటర్ వరకు నీళ్లు వస్తున్నాయని,కింది ఆయకట్టు సాగునీటిని వదిలి రైతులను ఆదుకో వాలని కోరారు. అల్లంపూర్ నియోజకవర్గంలోని క్యాతూరు శివారులో దాదాపు వేల ఎకరాల మిరుప పంట సాగైననట్లు అధికారులు వెల్లడిం చారు. లిఫ్ట్ ఇరిగేషన్లకు కృష్ణ నది నీళ్లు అందకపోవడంతో ఇరిగేషన్లు పనిచేయడం లేదని పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి దాపురిం చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు సాగునీళ్లు వదిలిపై ఆయకట్టు రైతులకు ఉపకారంగా మారిందని కిందే ఆయ కట్టైనా డిస్ట్రి బ్యూటర్ 38 నీళు వదిలి పంటలను కాపాడాలని కో రారు. లేనిపక్షంలో పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు ఆత్మహ త్యలే శరణ్యం అని, మరో మార్గం లేదని ఆవేదన వ్యకం చేస్తున్నారు.

నీటి సమస్యను తీర్చండి..

రైతుల కష్టాలు ఎరిగిన నాయకుడిగా పేరొందిన ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి పంటపొలాలకు నీటిని విడుదల చేసేలా తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఆర్డీఎస్ సాగునీటి సమస్య క్యాతుర్ రైతులను వేధిస్తుందని, ఆర్డీఎస్ ద్వారా నీళ్లు వస్తే తప్పా మిరప పంటను కాపాడుకునే అవకాశం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి రెండు లక్షల వరకు పెట్టుబడులు పెట్టినప్పటికీ చివరి దశలో పంటలకు నీరందకపోవడంతో పంటలు పూర్తిగా దెబ్బ తినే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఆర్డీఎస్ కెనాల ద్వారా సాగునీటిని విడుదల చేయాలని కోరారు.

కల్వకుర్తిలో విజయంపై
ఎవరి ధీమా వారిదే..!

- మధ్యాహ్నం రెండు గంటలకే చేతులెత్తేసిన బీఆర్ఎస్
- కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్య గట్టి పోటీ
- ఫలితాలపై ప్రతి ఒక్కరు ఆసక్తి



నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికలలో హోరాహోరీగా తలపడిన అభ్యర్థులు విజయం పై ఎవరి ధీమా వారిదే అన్న చందంగా ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, బిజెపి అభ్యర్థి తల్లోజు ఆచారి, బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ లు గత నెల రోజులపాటు ఎన్నికల ప్రచారంలో హోరాహోరీగా తలపడ్డారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ అధికార పార్టీ నాయకులు ప్రచారంలో వెనుకబడుతూ వచ్చారు. తీరా అసెంబ్లీ ఎన్నికల రోజు మధ్యాహ్నం తర్వాత చేతులెత్తేశారు. కొంతమంది అధికార పార్టీ నాయకులు కారు గుర్తుకు కాకుండా బిజెపికి ఓటు వేయాలంటూ పలు పోలింగ్ బూతుల వద్ద ప్రచారం చేసినట్లు సమాచారం. దీంతో అధికార పార్టీకి ఆశించిన స్థాయిలో ఓట్లు పడలేదని చర్చ పట్టణంలో కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి బిజెపి అభ్యర్థి తల్లోజు ఆచారి ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి గట్టి పోటీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి ఆరోగ్యానికి పథకాలు తదితర అంశాలతో కసిరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా, బిజెపి అభ్యర్థి ఆచారి మాత్రం ప్రజలలో సెంటిమెంటు రగిల్చేందుకు ప్రతి గ్రామంలో కన్నీళ్లు పెట్టుకున్నారు. దీంతో పలువురు ఆచారి కి అండగా నిలిచినట్లు సమాచారం. కల్వకుర్తి పట్టణంలో కసిరెడ్డి తో పాటు ఆచారి కి బలమైన ఓట్లు పడ్డట్లు సమాచారం. మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో కసిరెడ్డి నారాయణరెడ్డి కి అధిక ఓట్లు పడ్డట్లు తెలుస్తుంది. వెల్దండ మండలంలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది పట్టణంలో ఆచారి కి గ్రామాలలో కసిరెడ్డికి ఓట్లు పడ్డట్లు సమాచారం. ఆమనగల్లు మండలంలో ఆచారి కి మెజార్టీ ఓట్లు వచ్చే అవకాశం ఉంది. కడ్తాల్, మాడుగుల, తలకొండపల్లి మండలాలోను కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వస్తుందనే అభిప్రాయం ఆ పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. ఈనెల మూడవ తేదీన వెలువడనున్న ఫలితాలపై ప్రజలందరూ ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారు.

వ్యవసాయానికి భరోసేదీ?

- గిట్టుబాటు కాని వ్యవసాయ భరోసా లేదు
- పట్టించుకొని పాలకులు
- రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

అరు కాలాలు కష్టపడి పంటలు పండిస్తున్న రైతన్న వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదని ఆందోళన చెందుతున్నారు దిగిబడిన తగ్గిన పంట లు పెట్టుబడి రాణి దుస్థితి ఆందోళన రైతులు ప్రభుత్వం ఆదుకోవాలి వీపనగండ్ల మండలంలో మినుములు, వరి, వేరుశనగ, కంది పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతులకు ఏమాత్రం భరోసా ఇవ్వడం లేదు. వాతావరణం అన్ని గుళించకపోవడంతో వేసిన పంటలు చీడపీడలు సోకి నియంత్రించడానికి అధిక ఖర్చులు, కావడం ఇంకోవైపు వర్షాలు రాకపోవడంతో దిగుబడులు తగ్గడంతో పాటు పండిన పంటలకు మద్దతు ధర లేక ఆందోళన చెందుతున్న రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.



నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల మండలంలో జూరాల కాలువల కింద సుమారు 3500, బీమా కాళ్ళ కింద 4000 ఎకరాలు బోర్ బావుల కింద, 6000 ఎకరాలు వరి, మినుములు, వేరుశనగ, మిగతా భూముల్లో ఇతర పంటలు సాగు చేస్తున్నారు వరికి ఏ గ్రేడ్ 2203, బి గ్రేడ్ 2 183 మద్దతు ధర ప్రకటించింది ఈ సంవత్సరం వాతావరణం అనుకూలించక వర్షాలు సరిగా పడక వేసిన కొన్ని గ్రామాలలో విత్తనాలు పంట ఎండిపోవడం జరిగింది అడపాదప వర్షాలు భారీగా కురవకపోవడంతో గ్రామాల్లో పంటలు ఎండిపోవడం రైతులు తీవ్రంగా ఆందోళనల గురయ్యారు భీమా కాలువల, జూరాల కాలువల సాగునీరు చివరి రాయకట్టు రైతులకు లేటుగా రావడంతో లేటుగా సాగు చేయడం జరిగింది పంటలు చేతికి రాకుండానే సాగునీరు అందక వర్షాలు కురువక పంటలు ఎండిపోవడం సంగినేనిపల్లి, సంపత్ రావు పల్లి, సింగవరం తూముకుంట, పలు గ్రామాలలో పంటలను పశువులకు గొర్రెలకు మేయపడం జరిగింది కొన్ని గ్రామాలలో కొంత సాగునీరు రైతులకు వచ్చిన దిగుబడులు తగ్గాయని మండల ప్రజలు ఎక్కువగా వరి, వేరుశనగ సాగుచేసి ...



సంవత్సరానికి ఈ సంవత్సరం కి వ్యవసాయ ఖర్చులు, ఎరువులు, పిచికారి మందులు గణనీయంగా పెరిగాయని నాకు సుమారు ఖర్చు అవ్వడం జరిగిందని ఎకరా దిగుబడికి మినుములు ఐదు గంటలు సరిగా రావడం వ రికి 16, 17 కింటాలు మాత్రమే దిగుబడి వస్తుందని ప్రస్తుత మద్దతు ధర పోల్చుకుంటే ఎకరాకు 38,000 గిట్టుబాటు అవుతుందని రైతులు ఆందోళనకు నిరాశకు గురవుతున్నారు ప్రభుత్వం రైతంగాన్ని పాదుకవలసిన పరిస్థితి ఎంతైనా ఉంది వారి ఆయకట్టు గ్రామాలకు సాగునీరు అందక పంటలు ఎండిపోయిన పొలాలను రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పంటలను పరిశీలించి రైతన్న సాగునీరు ఇవ్వాలని పెబ్బేర్ లో ఉన్న బీమా, జూరాల కార్యాలయాల ముందు రైతులను సమీకరించి ఆందోళన చేపట్టారు పంటలు ఎండిపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



అధికారులు పర్యవేక్షణ కరువు



భీమా ,జూరాల, అధికారుల నిర్లక్ష్యం పర్య వేక్షణ చేయక పోవడం వల్లనే చివర ఆకట్టు రైతులు సాగు నీరు అందక పంటలు జరిగిందన్నారు పెబ్బేరు నుంచి రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటర్ల నీరు వృధాగా పోకుండా అరికట్టి ఉంటే పంటలు చేతికి వచ్చేవని సాగు చేసిన పంటలు పెట్టుబడును రాక నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

మేకల ఆంజనేయులు
వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

ఖర్చులు పెరుగుతున్నాయి



పంటలు సాగు చేయడానికి వ్యవసాయ ఖర్చులు ఎరువులు, పిచికారి మందులు ఖర్చులు పెరిగాయి. సాగుచేసిన పంటలకు దిగుబడులు తగ్గాయి గిద్దిపాడు కావడంతో పెట్టుబడులు కూడా రావడం లేదు.

ఈశ్వరయ్య.
రైతు గోవర్ధనగిరి

ఈసారి నష్టపోయా

రెండున్నర దగ్గర వరి పంట పండించాం కానీ దిగుబడి సరిగా రాలేదు గత ఏడాదిలో పోల్చుకుంటే చాలా తక్కువగా దిగుబడి వచ్చింది నష్టపోవడం జరిగింది ప్రభుత్వం ఆదుకొని చర్యలు తీసుకోవాలి.



కురువ చిన్నయ్య.
రైతు సంపత్ రాపల్లి

పంటలు ఎండిపోయాయి

పంటలు సాగుచేసిన నెల రోజుల్లోనే వర్షాలు సరిగా కురువకపోవడం చివరి ఆయకట్టు పంటలకు బీమా జూరాల కాలువల ద్వారా సాగునీరు రాకపోవడంతో పంటలు పూర్తిగా ఎండిపోయాయి తీవ్రంగా నష్టపోయాం రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.



రాజు, రైతు తుంకుంట

ఈవీఎం బాక్స్‌లో భవిత బద్రం

- మార్పు కోరిన ఓటరు
- పోలింగ్‌లో కనిపించిన ప్రభుత్వ వ్యతిరేకత
- వ్యతిరేక ఓటు చీలకపోతే కాంగ్రెస్‌కే లాభం
- మంత్రులు, ప్రధాన ఎమ్మెల్యేలకు ఎదురుగాలి
- ఎమ్మెల్యేలకు ముచ్చెమటలు పట్టించిన యువత, నిరుద్యోగులు,కార్మికులు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ప్రభుత్వ వ్యతిరేకత ఒక వైపు అభ్యర్థుల నియంత పాలన మరోవైపు జిల్లా ప్రజలను ప్రభావితం చేసింది. అధికార పార్టీ నాయకులు ఎంత ప్రచారం చేసినా... ప్రజల చెవికి ఎక్కలేదు. మంత్రులు ఎమ్మెల్యేలకు సైతం ఎదురుగాలి తప్పడం లేదు. ముఖ్యంగా యువత నిరుద్యోగులు అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టించారు. సుమారు 40 రోజులుగా అధికార బీఆర్ఎస్, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రచారం ఎవరిని ఒడ్డుకు చేర్చుతుందో చూడాలి. గురువారం జరిగిన పోలింగ్‌లో కాంగ్రెస్ గాలి వీస్తోందని అనేక సర్వేలు చెబుతున్నాయి. కాంగ్రెస్ బాగా పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన నాయకుల దూకుడును జిల్లా ఓటర్లు అంగీకరించలేదు. ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో రెండు అలంపూర్, అచ్చంపేట నియోజకవర్గాలను ఎస్సీలకు కెటాయించారు. అచ్చంపేటలో ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు గువ్వల తీరు బాగా లేదనే చర్చ ఉంది. ఇతని వ్యవహార తీరు పట్ల సొంత కార్యకర్తలే విసుక్కుంటున్నారు. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఆగడాలను నిలువ రించడానికి ప్రయత్నం చేస్తే... దాడులు సైతం చేశారు. దీంతో అక్కడ అధికార పార్టీకి వ్యతికేక వాతావరణం నెలకొంది. ఇక అలంపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గతంలో ఓడిన సానుబూతి ఉంది. ముఖ్యంగా బీఆర్ఎస్ అభ్యర్థికి రాజకీయ అనుభవాలు లేవు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్‌రాంరెడ్డి నిలబెట్టాడు. దీంతో అక్కడ అధికార పార్టీకి వ్యతిరేక వాతావరణం ఉంది. దీంతో గురువారం జరిగిన ఎన్నికల్లో అధికశాతం కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపినట్లు సమాచారం. జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై అనేక ఆరోపణలు ఉన్నాయి. తమ్ముడు శ్రీకాంత్ విషయంలోనూ.. వ్యతిరేకత ఉంది. ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా.. అవినీతి అక్రమాలు, భూకబ్జాలు వారిని వెంటాడుతున్నాయి. దీంతో మొన్న జరిగిన పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోలింగ్ అయ్యిందన్న ప్రచారం ఉంది. వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి నీరంజన్‌రెడ్డి పై అనేక ఆరోపణలు ఉన్నాయి. అయినా ఓటర్లు నీరంజన్‌రెడ్డి వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థికి చిన్నారెడ్డి సహకరించకపోవడం వల్ల ఓట్లు బారీగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. కల్వకుర్తి, అచ్చంపేట, అలంపూర్, కొల్లాపూర్, మక్తల్, కొడంగల్ నియోజకవర్గాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయి. ఓటింగ్ సరళిని చూస్తే.. బీఆర్ఎస్‌ను ఇక్కడ మట్టి కరిపించారని తెలుస్తోంది. ఇక వనపర్తి గద్వాల, నారాయణపేట జడ్చర్లలో గట్టి ఎవరు గెలిచినా తక్కువ ఓట్లతో బయట పడతారు. నారాయణపేట, దేవరకద్ర, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాలు బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం నెలకొంది. గురువారం జరిగిన ఓటింగ్ సరళి పరిశీలిస్తే.. బీఆర్ఎస్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి.



ఫలితాలు ఈవీఎంలో బద్రం

గురువారం జరిగిన ఎన్నికల విజయం ఇవిఎంలో బద్రంగా ఉన్నాయి. నియోజకవర్గాల వారిగా ఈవీఎంలను ముందే నిర్ణయించి నట్లుగా బద్ర పరిచి పోలిస్ బద్రత ఏర్పాటు చేశారు. ఈనెల మూడున జరిగే కౌంటింగ్ తర్వాత ఫలితాలు వెలువడ నున్నాయి.అప్పటి వరకు ఉత్కంఠ తప్పదు.



జడ్చర్ల గెలుపుపై
ఎవరికి వారే



- నేనే గెలుస్తానని మరొకరు నేనే గెలుస్తారని మరొకరు
- ధీమాతో పలు పార్టీల నాయకులు

నవతెలంగాణ- బాలానగర్

జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి పోటీపడ్డారు.కాంగ్రెస్ పార్టీ నుంచి రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన జనంపల్లి అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ తెచ్చుకొని పోటీపడ్డారు.జడ్చర్ల నియోజకవర్గం లోని బాలానగర్,రాజాపూర్,నవాబ్‌పేట,జడ్చర్ల,మిడ్జిల్,ఊరుకొండ మండలాలలోని అన్ని గ్రామాలలో గిరిజన తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అభిమానులు కార్యకర్తలు అభ్యర్థులు గెలుపు దీమాతో ఉన్నారు. నవంబర్ 30వ తేదీన జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ ఓట్లు నిర్వహించారు .గత నెల రోజుల నుండి ఎన్నికలలో ప్రచారం లో నిమగ్నమైన కాంగ్రెస్ ,టిఆర్ఎస్, బిజెపి పలు ఇండిపెండెంట్ పార్టీలు నాయ కులు జోరుగా చేశారు.తామే గెలుస్తామని ధీమాతో టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలుస్తామని దీమా వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ ఇతర పార్టీ నాయకులు బీసీ నినాదం ఉన్నది. మేమే గెలుస్తామని ధీమాతో ఉన్నారు. ఈనెల మూడవ తేదీన ఓట్ల లెక్కింపు కొనసాగుతుండటంతో మేమే గెలుస్తాము లేదు. మేమే గెలుస్తామంటూ బెట్టింగ్ల మీద బెట్టింగులు నడుస్తున్నాయి. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చెర్ల గోల లక్ష్మారెడ్డి పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా మంత్రిగా విధులు నిర్వహించారు. అనుభవం ఉన్న వ్యక్తి కార్యకర్తలు ఉత్సాహంతో తామే గెలుస్తామని ధీమాతో ఉన్నారు.

ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠంగా
ఎదురుచూపులు







అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై గెలుపు ఓటమి ల పై నల్లమల్ల లో తీవ్రంగా చర్చ జరుగుతుంది. ఈవిఎంలలో ఎమ్మెల్యేల భవితవ్యం దాగి ఉంది. అచ్చంపేట అసెంబ్లీ బరిలో 14 మంది అభ్యర్థులు ప్రధానంగా పోటీ కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల మధ్య ఉంటుంది. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2. లక్షల 42 వేల129 మంది ఉన్నారు. 79.97శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

నవతెలంగాణ -అచ్చంపేట

ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్
- స్ట్రాంగ్ రూం ల వద్ద 24 /7 పటిష్టనిగా
- రోజుకు మూడు షిఫ్టులుగా ప్రతి షిఫ్ట్కి 32 మంది భద్రతా సిబ్బంది
- నలుగురితో మొబైల్ భద్రత టీం



కందనూలు : ఈ నెల 3 వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా చూసేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదేశించారు.కౌంటింగ్ నిర్వహణ పై శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఉదయ్ కుమార్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో అధికా రులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ....ఆదివారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని,అదే రోజు సాయంత్రానికి పూర్తి ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉందన్నారు.లెక్కింపునకు ఏర్పాట్లు3న జరగనున్న ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. నాగర్ కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 141 టేబుల్ లతో 19 రౌండ్లు, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 14o1 టేబుల్ లతో 20 రౌండ్ల, అచ్చంపేట నియోజకవర్గంలో 14o1 టేబుల్ లతో 20 రౌండ్ల లో ఈవీఎంలలో నీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద భారీ ఏర్పాటు చేసిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బల గాలతో స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ అనుమతి ఉన్నవారికే స్ట్రాంగ్ రూమ్స్ లోకి అనుమతి ఉంటుందన్నారు. మూడు నియోజక వర్గాలకు సంబంధించిన వేరు వేరు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఒక్కో నియోజక వర్గంలో 14o1 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.లెక్కింపులో జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నమన్నారు. ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు లెక్కించనున్నారు.పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం కు 3 టేబుల్ లను ఏర్పాటు చేసి ఒకే రౌండ్ లో లెక్కింపు పూర్తి చేస్తారు. అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాలులో 14 టేబుల్ లను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని తెలిపారు.ప్రతి టేబుల్ కు 5 గురు ఉంటారు. కౌంటింగ్ కోసం పూర్తిగా సిద్ధం అవుతున్నమన్నారు.ప్రతి నియోజకవర్గపు కౌంటింగ్ కేంద్రంలో ప్రతి టేబుల్ వద్ద సీసీ కెమెరాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కౌంటింగ్ కేంద్రం దగ్గర మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ పోస్టల్ ఓట్ల కౌంటింగ్..ఎనిమిదిన్నర నుంచి ఈవీఎంల లెక్కింపు ఉంటుందని కలెక్టర్ చెప్పారు. డిసెంబర్ 3వ తేదీన ఆదివారం జరిగి కౌంటింగ్ కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శనివారం | డిసెంబర్ 02, 2023 | www.navatelangana.com

స్టయిల్ పాయింట్ వద్ద జన జాతర

- మద్యం కోసం వచ్చిన ఉమ్మడి జిల్లా మద్యం దుకాణం దారులు

తిమ్మాజిపేట : నూతన ఎక్సైజ్ సంవత్సరం శుక్రవారం నుంచి ప్రారంభం కావడంతో లక్కీ డిప్పు ద్వారా ఉమ్మడి జిల్లాలో మద్యం యజమానులు మద్యం కోసం మండల కేంద్రంలోని టీఎస్ బీసీ ఎల్ స్టాక్ పాయింట్ కు ఉదయం 7 గంటలకే తరలివచ్చారు. లిక్కర్ షాపులు153 బర్లు 25 దుకాణాల యాజమానులు తరలివచ్చారు. షాపు దక్కించుకున్న యజమానులకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, రిజిస్ట్రేషన్ ఫామ్, వెండర్ రిజర్వేషన్ ధ్రువపత్రాలు తీసుకొచ్చిన వారికి లిక్కర్ బీర్ స్టాక్ ఇస్తున్నామని ఇన్చార్జి డీఎం లచ్చయ్య తెలిపారు. ఇందులో 7 మంది మహిళలు కూడా ఉండటం గమనార్హం మహబూబ్ నగర్ జిల్లా నుంచి 54 నాగర్ కర్నూల్ నుంచి 67 రంగారెడ్డి పరిధిలోని షాద్నగర్ నుంచి 27 దుకాణాలు మద్యం కోసం వచ్చారు. అయితే కొందరు మద్యం కోసం పురుషులతో పాటు మహిళలు వచ్చారు. తొలి రోజు రేషన్ పద్ధతిలో మద్యం అందించారు. అన్ని దుకాణాలకు మద్యం అందించాలన్న అధికారుల ఆదేశాల మేరకు దుకాణానికి 200 బీరు 100 లిక్కర్ ఇచ్చారు. శనివారం కూడా ఇదే పద్ధతిలో అందించనున్నట్లు ఇంచార్జ్ డిఎం లచ్చయ్య తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి మొదట మద్యం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. తొలిరోజు కావడంతో స్టాక్ పాయింట్ వద్ద జనాలు కిక్కిరిసి పోయింది దీంతో వాహనాలు బారులు తీరాయి సాయంత్రం వరకు మధ్య అమ్మకాలు కొనసాగాయి.

ఆత్మకూరు మండలంలో 79శాతం పోలింగ్

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మండలాలలో గురువారం జరిగిన ఎన్నికలలో ఆత్మకూరు మండలంలో 35 కేంద్రాలకు 30,563 ఓటర్లు కలరు, ఓటు వేసినది 24,158. శాతం 79.04, అమర చింత మండలంలో 26 పోలింగ్ కేంద్రాల గాను ఓటర్లు 22,542 మంది కలరు, ఓటు వేసినది 18,435,శాతం 81.78. గా నమోదైనది ఆత్మకూరు పట్టణంలోని పోలింగ్ నెంబర్ 207 నందు గురువారం రాత్రి 7:30 వరకు పోలింగ్ జరిగినది.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఆందోళనకు గురికావద్దు



వీపనగండ్ల : ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులు ఆందోళన కు గురి కావద్దని డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య వైద్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటూ వ్యాధి కాదని, ఆందోళనల గురి కావద్దని సూచించారు. వ్యాధిగ్రస్తుల పట్ల సమానంగా ఉండాలని, వివక్షత చూపకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రార్థనలు



ఆత్మకూరు : అమరచింత మండల కేంద్రంలో శుక్రవారం హజరత్ షా, మహబూబ్ సుహానీ దర్గాలలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి గెలవాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు అశ్వక్ , సోషల్ మీడియా అధ్యక్షులు థౌఫిక్, యూత్ కాంగ్రెస్ పట్టణ నాయకులు అక్బర్ ,కాంగ్రెస్ నాయకులు అక్బర్, సిపిఎం నాయకులు పాషా, సీపీఐ నాయకులు నీసార్ ,మైనార్టీ నాయకులు మహమ్మద్, జిలాని ,గౌస్, షబ్బీర్, ఖదీర్, ఫయాజ్ ,సద్దాం, మలాగ్, వహీద్ ,తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో 83.26శాతం పోలింగ్

కల్వకుర్తి : ఈసారి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఓటింగ్ శాతం నమోదయింది. మొత్తం 2, 41, 762 ఓట్ల గాను 2,01,285 ఓట్లు పోలయ్యాయి. పురుషుల ఓట్లు 1, 02, 739 ఫోను కాగ, మహిళల ఓట్లు 98, 546 పోలయ్యాయి. 83.26 శాతం పోలింగ్ నమోదైంది. ముగ్గురు నాయకుల మధ్య ప్రధాన పోటీ నెలకొనడంతో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో అంతుచికడం లేదు. 60 నుంచి 70 వేల కోట్లు వచ్చిన వ్యక్తి విజయం సాధించే అవకాశం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికలలో 62 ఓట్లు సాధించిన జైపాల్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ సారి ముగ్గురిలో ఎవరికి అధికంగా ఓట్లు పడ్డాయో వేచి చూడాలి.

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని



వనపర్తి : ప్రతి ఒక్కరూ ఎయిడ్స్, హెచ్ఐవీల పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ వి. రజిని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని లారీ డ్రైవర్స్ క్లీనర్స్ అసోసియేషన్ సభ్యులకు హెచ్ఐవీ, ఎయిడ్స్ పై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్యదర్శి రజని మాట్లాడుతూ నేటి సమాజంలో చాప కింద నీరుల ఎయిడ్స్, హెచ్ఐవీ ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిడ్స్ హెచ్ఐవీ లపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రాణాంతక వ్యాధితో ఎవరూ ప్రాణాల మీదికి తెచ్చుకోకూడదని సూచించారు. తెలిసే తెలియక జరిగే పొరపాట్ల వల్ల కొన్ని వ్యాధులు వస్తుంటాయని, అలాంటిదే హెచ్ఐవి ఎయిడ్స్ అని గుర్తు చేశారు. సమాజం నుంచి ఈ వ్యాధిని కూకటి వేళ్ళతో తెగిలించాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రతి ఒక్కరూ అవగాహనతో వ్యాధి విస్తరించకుండా నిర్మూలించడమే పరిష్కార మార్గమని ఆమె సూచించారు. అలాగే దేశ పౌరులుగా మనందరిపై ఇలాంటి వ్యాధులను దూరం చేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అక్రమంగా ఏర్పరచుకునే లైంగిక వాంఛలతో, హెచ్ఐవి కలిగిన రక్త మార్పిడి,ఇతరులు వాడే చిరంజీవిలు వంటి వాటి వల్ల ఈ వ్యాధి తీవ్రంగా ప్రబలుతోందన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం వల్ల ఎయిడ్స్ ను నివారించే మార్గం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ ఎయిడ్స్ విభాగం అధికారి బండారి శ్రీనివాసులు, న్యాయవాదులు జీ ఉత్తరయ్య, సఖి కేంద్రం కౌన్సిలర్ డేగల కృష్ణయ్య, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు భీమయ్య, యూనియన్ సభ్యులు డ్రైవర్లు క్లీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కృతజ్ఞతలు

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు బీ.రాములు



వనపర్తి :
వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుడిమేగా రెడ్డికి నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి ఆశీర్వదించినందుకు అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేగారెడ్డి మద్దతుగా ఓట్లు వే యించిన వనపర్తి పట్టణం మండ లాల గ్రామల తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నాగర్ కర్నూల్ పార్ల మెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీ రాములు కృతజ్ఞతలు తెలిపారు. వనపర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి రాములు మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ సర్వే సంస్థల ఆధారంగా 70 శాతం వరకు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నదని వారన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టింది హైదరాబా దు లోనని బి ఆర్ ఎస్ నాయకులు ఆంధ్ర పార్టీ అని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. అసలు రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎక్కువ శాతం తెలుగుదేశం పార్టీ వారే ఉన్నారని అన్నారు. ప్రజా తీర్పు శిరసా వహించాల్సిందేనని వా రు పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఉన్నదని, ఓటు బ్యాంకు ఉన్నదని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీని పటిష్టం చేయడానికి సన్నద్ధమవుతున్నారని వారు పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీ. రాములు తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యేకంగా విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి ఏర్పుల వెంకటయ్య యాదవ్, హెూటల్ బల్ రాం, కొత్త గొల్ల శంకర్ బాలరాజ్ తాడిపర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు,
వనపర్తి
O.S.NO.36 OF 2022

Between:
గొల్ల చిన్న రాములు .....వాది
మరియు
శ్రీమతి.హరిజన్ మణెమ్మ & అనదర్
....ప్రతివాదులు

To,
D-1)శ్రీమతి.హరిజన్ మణెమ్మ @ లంబడి మణెమ్మ **W/o**శ్రీను,వయస్సు;52 సంవత్సరాలు,వృత్తి;వ్యవసాయం,**r/o.H.No.**4-32,కనయపల్లి గ్రామము,కోత్తకోట మండలము,వనపర్తి జిల్లా.
ఇందు మూలముగా తెలియజేయటం ఏమనగా పై తెలిపిన వాది స్పెసిఫిక్ ఫెర్ఫార్మన్స్ అఫ్ కాంట్రాక్ట్ కొరకు పై తెలిపిన కోర్టు యందు కేసు వేసిఉన్నారు.ఇందులో మీకు సమన్లు ముట్టనదున కోర్టువారు పత్రికముఖాముగా నోటీసు జారిచేసినారు.కావునా తేది 21-12-2023 నాడు పై తెలిపిన కోర్టునందు ఉదయం గం.10-30ని.హాజరై మీ జవాబు తెలుపగలరు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు.
పి.శ్రీరాంరావు,పి.మన్మోహన్ రావు,పి.వనజా దేవి,డి.ఆశోక్‌రావు,టి.శిరిష్ చంద్రప్రసాద్, ఎస్.రమేష్,పి.రఘు వంశీ,ఎ.భరత్ కుమార్,
న్యాయవాదులు,వనపర్తి.
సెల్ నెంబర్;9440465174,
9396800343

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్,వనపర్తి
O.S.NO.168 OF 2022

Between:
T.వెంకటేశ్వర్ రెడ్డి .....వాది
మరియు
T.కొండా రెడ్డి ఇతరులు
....ప్రతివాదులు

To,
D-1)T.కొండా రెడ్డి **s/o.**లేట్ **T.**శంకర్‌రెడ్డి **r/o.H.No.**1-14,సల్కలాపూర్ గ్రామం.ఘనపూర్ మండలం,వనపర్తి జిల్లా.
D-2)T.టీకా రెడ్డి **s/o.**లేట్ **T.**శంకర్ రెడ్డి **r/o.H.No.**1-14.సల్కలాపూర్గ్రామం,ఘనపూర్ మండలం,వనపర్తి జిల్లా.
D-3)T.వాసుదేవ్ రెడ్డి **s/o.**లేట్ **T.**బాల్‌రెడ్డి రెడ్డి **r/o.H.No.**1-19,సల్కపూర్ గ్రామం, ఘనపూర్ మండలం,వనపర్తి జిల్లా.
D-4)T.జగన్మోహన్ రెడ్డి **s/o.**లేట్ **T.**బాల్ రెడ్డి **r/o.H.No.**1-19,సల్కలాపూర్ గ్రామం ఘనపూర్ మండలం,వనపర్తి జిల్లా.
D-5)T.రామ్ రెడ్డి **s/o.**లేట్ **T.**బాల్ రెడ్డి, **r/o.H.No.**1-19సల్కలాపూర్ గ్రామం.ఘనపూర్ మండలం,వనపర్తి జిల్లా.
D-6)T.చంద్రశేకర్ రెడ్డి **s/o.**లేట్ **T.**బాల్‌రెడ్డి,**r/o.H.No.**1-19 సల్కలాపూర్ గ్రామం,ఘనపూర్ మండలం,వనపర్తి జిల్లా.
ఇందు మూలముగా తమరికి తెలియజేయటం ఏమనగా పై తెలిపిన వాది **Suit for Perpetual injunction** కొరకు మరియు **Temparary injunction I.A.No.338 of 2022**పై తెలిపిన కోర్టు యందు మీపై కేసు వేసిఉన్నారు.ఇందులో మీకు సమన్లు ముట్టనందున కోర్టువారు పత్రికాముఖముగా నోటీసు జారిచేసినారు.కావున తేది 08-12-2023 నాడు పై తెలిపిన కోర్టునందు ఉదయం గం. 10-30ని.హాజరై మీ జవాబు తెలుపగలరు. లేనిచో మీపరోక్షంలో కేసు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు.
పి.శ్రీరాంరావు,పి.మన్మోహన్ రావు,పి.వనజా దేవి,డి.ఆశోక్‌రావు,టి.శిరిష్ చంద్రప్రసాద్, ఎస్.రమేష్,పి.రఘు వంశీ,ఎ.భరత్ కుమార్,
న్యాయవాదులు,వనపర్తి.
సెల్ నెంబర్;9440465174,
9396800343

(Order.5 rule:20 C.P.C)
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్,వనపర్తి
E.A.No.239 OF 2023
E.P.No.62 of 2019

Between:
పుల్లరి నాగన్న
....**D.Hr**/వాది.
మరియు
డి.వెంకట్ రెడ్డి & ఇతరులు.
....**J.Dr**/ప్రతివాదులు

To,
D-2)డి.మహాలక్ష్మి **W/o** లేట్ డి.నాగిరెడ్డి,వయసు;35 సంవత్సరాలు,వృత్తి;ప్రైవేటు ఉద్యోగి,**r/o** చందాపూర్ గ్రామము,వనపర్తి మండల మరియు జిల్లా.
D-3)డి.ప్రవాలిక **D/o**లేట్ డి.నాగిరెడ్డి,వయసు;10 సంవత్సరాలు,వృత్తి;విద్యార్థి,**r/o** చందాపూర్ గ్రామము,వనపర్తి మండల మరియు జిల్లా.(మైనర్)
D-4)డి.రాంభూపాల్ రెడ్డి **S/o**లేట్‌డి.లింగా రెడ్డి,వయసు;34 సంవత్సరాలు,వృత్తి;వ్యవసాయం,**r/o**చందాపూర్ గ్రామము,వనపర్తి మండల మరియు జిల్లా.
D-5)డి.లక్ష్మి **W/o**శివరెడ్డి **D/o** లేట్ డి.లింగా రెడ్డి,వయసు;36సంవత్సరాలు,వృత్తి;వ్యవసాయం,**r/o** చందాపూర్ గ్రామము,వనపర్తి మండల మరియు జిల్లా.
ఇందు మూలముగా తమరికి తెలియజేయటం ఏమనగా పై తెలిపిన వాది **E.A.No 239 og 2023** అను పిటిషన్‌లో భూమిని మండల సర్వేయర్ ద్వార కొలుచుటకు అడ్వకేట్ కమీషనర్‌ను నియమించడం కొరకు పై తెలిపిన కోర్టు యందు పిటిషన్ వేసిఉన్నారు.ఇందులో మీకు సమన్లు ముట్టనందున కోర్టువారు పత్రికాముఖముగా నోటీసు జారిచేసినారు. కావున తేది 07-12-2023 నాడు పై తెలిపిన కోర్టునందు ఉదయం గం.10-30ని.హాజరై మీ జవాబు తెలుపగలరు.లేనిచో మీ పరోక్షంలో కేసు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు.
పి.శ్రీరాంరావు,పి.మన్మోహన్ రావు,పి.వనజా దేవి,డి.ఆశోక్‌రావు,టి.శిరిష్ చంద్రప్రసాద్, ఎస్.రమేష్,పి.రఘు వంశీ,ఎ.భరత్ కుమార్,
న్యాయవాదులు,వనపర్తి.
సెల్ నెంబర్;9440465174,
93968003430

హంగ్ ఛాన్సే లేదు...

హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్

- 71కి పైగా స్థానాలతో సింగిల్ లార్జెస్ట్ పార్టీ మాది
- మహబూబ్‌నగర్‌లో అత్యధిక మెజారిటీతో గెలుస్తా
- మీడియా సమావేశంలో మంత్రి వీ. శ్రీనివాస్‌గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఆదివారం వెలువడే ఫలితాల్లో అధికార బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా తిరిగి అధికారంలోకి వస్తుందని... కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ నాయకులు తప్పుడు సర్వేలతో ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని సురభి నాటకాలకు మించి వారు నటిస్తున్నారని విమర్శించారు. శుక్రవారం న్యూ టౌన్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. 2018లోనూ తమకు కేవలం 48 సీట్లు మాత్రమే వస్తాయని ఎగ్జిట్ పోల్ లో అంచనా వేశారని, అయితే అందుకు విరుద్ధంగా 88 స్థానాలు కైవసం చేసుకుని సత్తా చాటినట్లు గుర్తు చేశారు. మూడవ తేదీ ఫలితాల్లోనూ ఇది రిపీట్ అవుతుందని, తమకు 71 నుంచి 81 వరకు స్థానాలు వస్తాయని తెలిపారు. కొందరు మేధావులు, ఒక టీవీ ఛానల్ ఈ మేరకు సర్వే నిర్వహించిందని అన్నారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమకు మరోసారి పట్టం కట్టేలా చేస్తున్నాయన్నారు. బీజేపీ మత రాజకీయాలు, కాంగ్రెస్ కుల రాజకీయాలు చేస్తోందని , తమ పార్టీకి సీఎం కేసీఆర్ కుల, మత రాజకీయాలు అవసరం లేదన్నారు. శ్రీకాంతాచారి తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్నప్పుడు రేవంత్‌రెడ్డి ఎక్కడున్నారని ప్రశ్నించారు. తెలంగాణ పోరాటంలో ఏమాత్రం పాత్ర లేని వ్యక్తులు కూడా ఆ అంశంపై మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆరు నూరైనా తెలంగాణ హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పీ చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, జిల్లా గొర్రె కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతయ్య యాదవ్, బీ ఆర్ ఎస్ కే వీ అధ్యక్షుడు కృష్ణమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

జోగులాంబ గద్వాల : ఈ నెల 3న జరిగే సాధారణ ఎన్నికల కౌంటింగ్‌కు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, సాధారణ పరిశీలకులు పి వసంత కుమార్ తెలిపారు. శుక్రవారం గోనుపాడు పాలిటెక్నిక్ కళాశాలలో జనరల్ పరిశీలకులు వసంత కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఈవీఎం స్ట్రాంగ్ రూంలో ఈవీఎం లను రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి సీల్ చేసి భద్రపర్చినట్లు తెలిపారు. అలంపూర్, గద్వాల్ నియోజకవర్గాలకు సంబంధించి ఈవీఎం లను భద్రపర్చినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు ఫారం -18 ద్వారా దరఖాస్తు చేసుకుని ఐడీ కార్డులు తప్పనిసరిగా పొందాలన్నారు. వారు ఇచ్చిన పేర్ల ద్వారా ఇచ్చిన ఐడీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలో అనుమతి ఇస్తారని తెలిపారు. 3న ఉదయం ఏడు గంటలకు ఏజెంట్లు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, , ఆర్.డీ.ఓ చంద్రకళ ,అదనపు ఎస్పీ రవి, గద్వాల రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రెండో రాండమైజేషన్ విజయవంతం

– తేజస్ నందలాల్ పవార్



వనపర్తి : డిసెంబర్ 3న జరిగే కౌంటింగ్ నిర్వహణకు కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వ్ లను వనపర్తి నియోజకవర్గ సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సమక్షంలో శుక్రవారం చిట్యాల ఏఎంసీ గోదాంలో ఆన్లైన్ వెబ్ ద్వారా రెండవ ర్యాండమైజేశన్ పూర్తి చేశారు. దీంతో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. రెండవ ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందికి 14 టేబుల్స్ కోసం సిబ్బందిని కేటాయించడం జరుగుతుందన్నారు. 20 శాతం అదనపు సిబ్బంది తో కలుపుకొని 22 కౌంటింగ్ సూపర్వైజర్లు, 25 కౌంటింగ్ అసిస్టెంట్లు, 23 మైక్రోబ్జర్వర్లు కౌంటింగ్ టీం ఉంటుందని తెలియజేశారు. నోడల్ అధికారులు, ఈ.డీ.ఎం. విజయ్, ర్యాండమైజేషన్ సందర్భంగా ఉన్నారు.



ఎయిడ్స్‌ని నిర్మూలిద్దాం

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్





నవతెలంగాణ - వనపర్తి

ఎయిడ్స్‌ని అంతం చేయడం మనందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యాన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమావేశ హాలులో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్ మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాధి అంతం మనందరి బాధ్యత అని, ఎయిడ్స్ వ్యాధి కలిగిన రోగిని ప్రేమతో వారిలో ధైర్యమైన లక్షణాలను తెలుపుతూ, వారికి యోగా, ధ్యానం, వివిధ ఆహారపు అలవాటు ద్వారా వారి జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని చెప్పుతూ వ్యాధి రావడానికి గల కారణాలు వివరిం చాలన్నారు. ఎయిడ్స వ్యాధి రాకుండా స్త్రీ, పురుషులు ఇతరులతో కండోమ్ లేకుండా శృంగారంలో పాల్గొన్నడం చేయరాదన్నారు. ఎయిడ్స వ్యాధి కలిగిన కలుషిత రక్తం శరీరంలోనికి పంపించడం ద్వారా కూడా ఎయిడ్స వస్తుందన్నారు. కలుషిత సూదులు, సిరంజిలు వాడటం ద్వారా వ్యాధి వ్యాప్ జరుగుతుందన్నారు. వ్యాధి కలిగిన గర్భిణుల ద్వార పుట్టబోయే పిల్లలకు వస్తుందన్నారు. ఎయిడ్స నివారణ మార్గాలు చెప్పుతూ కండోమ్ లు వాడటం ద్వారా, వైవాహిక జీవితంలో ఒక్కరితో మాత్రమే గడపడం ద్వారా వ్యాధి రాకుండా నివారించుకోవచ్చు అన్నారు. సెలూన్ షాపుల్లో డిస్పోజబుల్ బ్లేడ్ వాడటం ద్వారా వస్తుందన్నారు. డిసోపజబుల్ సిరంజిలు,సూదులు వాడటం ద్వారా, గర్భిణీయైన ప్రతి ఒక్కరూ, అనుమానం కలిగిన అందరూ దగ్గరలోని ఐ సీటీసీ సెంటర్లలో ఎయిడ్స పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎయిడ్స వ్యాధి కలిగిన గర్భిణులు డాక్టర్ల సలహ ద్వారా పుట్టబోయే పిల్లలకు ఎయిడ్స వ్యాధి రాకుండా కాపడవచ్చువన్నారు. వ్యాధి వచ్చిన వారిని ఐ సీటీసీ సెంటర్ల లో కౌన్సెలింగ్, యాంటీ వైరోటల్ ఉచిత మందులు ఇప్పించాలన్నారు. సమాజంలో ఎయిడ్స నియంత్రణ సలహాలు, అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. అనంతరం ఎయిడ్స నియంత్రణకు సేవ చేసిన వారికి ప్రశంస పత్రాలు, మెమోంట్ లు అందించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటి వైద్య ఆరోగ్యశాఖ ఆధికారి డా శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆధికారి డా సాయినాథ్ రెడ్డి వివిధ ప్రోగ్రాం ఆధికారులు డా పరిమళ, డా మంజుల, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఇందిరా ఝాన్సీ బాయ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, మాస్ మీడియా ఆధికారి చంద్రయ్య, నర్సింగ్ ఆధికారి శ్రీధర్ రెడ్డి, రవీందర్, హెచ్ ఇ జె మధు, చంద్రయ్య, నర్సింగా రావు, మహేశ్వరా చారి, వెంకట్ డిడిఎం, ఐ సీ టీసీ కౌన్సిలర్ సురేందర్ రెడ్డి, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.





ఈవీఎంల భద్రపర్చిన అధికారులు

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో చిట్యాల రోడ్ లో వనపర్తి అసెంబ్లీ ఎన్నికల కుసంబంధించి ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ ప వార్ ఎన్నికల ప్రొసీడింగ్ అధికారులతో కలిసి భద్రపరిచారు గట్టి పోలీస్ బందోబస్తు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ నాయకులు నిరంతరం ఈవీఎంలు పర్యవేక్షణ చేసుకునే అవకాశం అక్కడ వసతి కల్పించామని కలెక్టర్ తెలిపారు ఈవీఎంలు కట్టుదిట్టమైన భద్రతా దళాల మధ్య భద్రపరచామని కలెక్టర్ తెలిపారు.